# ప్రకాశక విజ్ఞప్తి

పదకొండవ శతాబ్దిలో పుట్టిందని చెప్పబడుతున్న తెలుగుకవిత అనేక విధాలుగా ఎదుగుతూ వచ్చింది. తమదైన ఒక వినూత్న శైలితో, తమకు పూర్వం ఉన్నవారి కంటే విశిష్ట పంథాను నెలకొల్పిన వారు ఆ యుగానికి, ఆ సంవిధానానికి మూలపురుషులుగా సాహితీ చరిత్రలో నిలిచిపోయారు.

అటువంటి వారి వైపు దృష్టి సారిస్తే ఆదికవి నన్నయ, అనంతరం తిక్కన, ఎర్రాప్రెగడ, నన్నెచోడుడు, పాల్కురికి సోమనాథుడు, నాచన సోముడు, శ్రీనాథుడు, పోతన, పెద్దన, తిమ్మన, పింగళి సూరన మొదలైన వారు తెలుగు కవితాసౌధానికి స్తంభాల్లా కనిపిస్తారు. తెలుగు కవితా జగత్తులో ప్రధానంగా చెప్పుకోబడుతున్న పురాణ, కావ్య, ప్రబంధ యుగాలలో వీరు ధ్రువతారల్లాగా వెలిగిన వారు. అందుకు కారణం వారి కవితా వైశిష్ట్యం, కవిత్వంలో వారు చూపిన వైవిధ్యం.

ఈ ప్రాచీన కవుల కవితాధోరణులను గురించి అర్వాచీన కవి విమర్శకులు రాసిన వ్యాసాల సంకలనమే ఈ ప్రాచీన కవితా వైజయంతి లోగడ తెలుగు భాషా సమితి వారు ప్రకటించిన విజ్ఞాన సర్వస్వ సంపుటాలలో అచ్చయిన ఈ వ్యాసాలను ఏర్చికూర్చి ఈ గ్రంథరూపంలో వెలుగులోకి కొని తేవడమైనది. ఇది విద్యార్థులకు, సాహితీ జిజ్ఞాసువులకు ఉపయోగ పడగలదని మేము ఈ ప్రయత్నం చేశాం. మా ప్రయత్నాన్ని పాఠకలోకం హర్షిస్తుందని విశ్వసిసున్నాం.

# విషయానుక్రమణిక


| | | | |
|---|---|---|---|
| నన్నయభట్టు | ... | విశ్వనాథ సత్యనారాయణ | ... 1 |
| పాల్కురికి సోమనాథుడు | ... | మల్లంపల్లి శరభయ్య | ... 17 |
| నన్నిచోడుడు | ... | కోరాడ రామకృష్ణయ్య | ... 24 |
| తిక్కన కొట్టరువు | ... | పింగళి లక్ష్మీకాంతము | ... 31 |
| నాచన సోమన | ... | విశ్వనాథ సత్యనారాయణ | ... 42 |
| ఎఱ్ఱాప్రెగడ | ... | నోరి నరసింహశాస్త్రి | ... 50 |
| అనంతామాత్యుడు | ... | కాటూరి వెంకటేశ్వరరావు | ... 57 |
| శ్రీనాథుడు | ... | ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి | ... 70 |
| పోతన | ... | గడియారం వెంకటశేషశాస్త్రి | ... 78 |
| కృష్ణదేవరాయలు | ... | విశ్వనాథ సత్యనారాయణ | ... 87 |
| అల్లసాని పెద్దన | ... | పింగళి లక్ష్మీకాంతము | ... 104 |
| నంది తిమ్మన | ... | పుట్టపర్తి నారాయణాచార్యులు | ... 113 |
| తెనాలి రామకృష్ణుడు | ... | విశ్వనాథ సత్యనారాయణ | ... 124 |
| రామరాజభూషణుడు | ... | వెంపరాల సూర్యనారాయణశాస్త్రి | ... 142 |
| పింగళి సూరన | ... | పింగళి లక్ష్మీకాంతము | .... 155 |
| ధూర్జటి | .... | మల్లంపల్లి శరభేశ్వరశర్మ | .... 162 |
| రఘునాథనాయకుడు | .... | వేదాల తిరువెంగళాచార్యులు | .... 174 |
| చేమకూర వెంకటపతి | .... | తాపీ ధర్మారావు | ..... 184 |

'మగఁ డెఱుఁగవలయుఁ గాదేన్
మగువ యెఱుఁగవలయుఁ గాక మగఁడతెఱఁగ
మ్మగువయు మగఁడును వెలిగా
జగమున సంసార మెట్లు జరగును జెప్పుఁడీ?

అని పలికి తమతోడికోడలిం బ్రసంగించి
'పని పంప వెఱతు మాదిత
పని యెప్పుడు చేసి చేసి పాయపడితిమి....
తనచేఁతకుఁ దోడు మమ్ముఁ దప్పులు పట్టున్.

'తా మాకు సత్త్వమైనది;
యా మఱఁదియు మాకు బావయై వర్తించున్
మే మియ్యిరువుర చేతను
బాములఁ బడలేము నాతి పాపుల భంగిన్.

'తన యాలును దానును గుడు
వను గట్టను నిట్టి యీ యవస్థలఁ బడ నే
మును మీరును నటె చాలం
దనిసితి మీ బ్రతుకుపట్టు దయ్యె మెఱుంగున్.

'కాంతుఁడు సిబ్బితికాఁడై కాంతయు నష్టైన నెట్లుకాఁపుర మింకన్' అను కళాపూర్ణోదయ రచనకు ఇవి ఆచార్యక మొనర్చుచున్నవి. ఈ ప్రజ్ఞ ముఖ్యముగా నాటక కర్తల సొమ్ము. మనకు మొన్నటివరకు నాటకములు లేని లోటును తిక్కన, అనంతుడు, సూరన కొంతకు కొంత తీర్చగలిగిరి.

అనంతునిలో ఇతర కావ్య కవుల వర్ణనా పటిమయు, ఈ నాటక రచనా పద్ధతియు సమపాళముగా అమరినవి. కథా గమనమున కడ్డువచ్చు వర్ణనల నీతడు చేయడు. ఆలంబనోద్దీపన విభావములకు పుష్టి కూర్చవలసిన పట్టులందు సముచితములగు వర్ణనము లీత డొనర్చును. తృతీయాశ్వాసమందలి వసంతర్తు పుష్పాపచయ జలకేళీ వర్ణనము లిందుల కుదాహరణములు. అవి మన మహాకవులు చేసిన వర్ణనముల కెందును దీసిపోవు. వసంత మేగుదెంచినంతట తరుచయము కారాకు రాల్చుట 'జర యుడిపిమాకుఁ గ్రమ్మరఁ దరుణత్వం బొసఁగు మనుచు ధరణీదేవిన్ బోరిఁబోరిఁ బూజించిన క్రియ' నున్నదట.

నుపబృంహితత మొనర్చినది. నత్కీరుని కథ కల్పితమహిమలేదు. మధురా ఖండము నుండి యీ క్షేత్రమున కంటు త్రొక్కబడి అది దక్షిణ కైలాస శిఖర దర్శనమునందు బుష్పితమైనది. నత్కీరుడు లోకములోనివాడు. కవితాభిమాన ధూర్వహుడు. దేవుని సైతము లక్ష్యపెట్టక ధార్ష్ట్యక మొనర్చిన ప్రత్యక్ష వాదప్రవణుడు. శంఖఫలకము మీది కవులకు నాయకమణి యతని యహంకార శిఖర మున్నది. కైలాస శిఖరము దృష్టి కానుట కతడు ప్రయాణించిన పరిణామ మార్గము క్లేశ దీర్ఘము. ముక్తి దక్షిణమున నుండగా ప్రయాణ ముత్తరమునకు సాగినది. దక్షిణ కైలాస శిఖర దర్శనము రోగవిముక్తితోపాటు నత్కీరునకు ముక్తిద్వారమును దెరచినది.

గణికాదారికల కథలో కవి పూర్వ జీవితమునందలి వైశిక వృత్తానుభవమును చిల్లతా ప్రరోహమునకు బాదు కట్టబడినది. గణికాదారికల పెంపకము, పూర్వవాసనా గతమగు శివభక్తితో క్రమావిష్కృతమగు వారి యౌవనము. తల్లి చేసిన కులధర్మోపదేశము, వారి సమాధానము, శ్రీ కాళహస్తియాత్ర, గర్భాలయములో జ్యోతిః కర్పూర శకలములవలె స్వామియందు వా రందిన సాయుజ్యము ధూర్జటి వాఙ్ముద్రలో బరిమళించినవి. ఇది నాలుగాశ్వాసముల ప్రబంధము, పద్యాంతములలో, ఆశ్వాసాంతములలో కవి ఆత్మానుభవమునకును యోగవిద్యా పరిణతికిని దృష్టాంతములు పెక్కులు.

'అఖిల ప్రపంచ భిన్నాభిన్న జ్యోతికి', 'నాదబిందు కళాతీ తేజునకు', 'బహుముఖ సువర్ణ ముఖరీలహరీ శీతల శిలాతలస్థిత మునిహృత్ బహిరబహిః పరిపూర్ణునకు', 'అహరహరుదితునకు', 'పంచేంద్రియ మత్తద్విప పంచాస్యకిశోరమునకు', 'భవభణి ఖగరాట్పంచాకోటికి', సతత త్రైగుణ్యవశామ్యత కేళి జగన్మహన్మహన్నిర్మాణ స్థితి భంజన కరణునకు', 'హాశక్లైః గుణేష చేంద్రియ తను ప్రత్యర్థితాపోత్థికా కోశాది వృత్తిరిక్తరూపః త్రిజగత్పాలంకషాకార',

'యోగిస్వాంత శకుంత వాగురిక' సర్వోపాధి శూన్యః'
'తేజో గండూషిత పద్మ జాండభవ చక్షుశ్రోత్ర పక్షీశ్వరాః'
'చిద్విద్యా ఘంటాపథచరతారక ఘంటారవహృత మనో
మృగ వ్యాధేశా!', 'నీవారాగ్ర శిఖాంత చిద్రసమయా!'

యోగాది విద్యలచే వేదాంతములచే ప్రతిపాద్యమాన మగు పరమానుభవము స్వాదుమార్గమున ఆనీయమానమగుట యీ కావ్యమునందలి వైశిష్ట్యము.

